క్లుప్తంగా

నేడు రంజాన్ పర్వదినం



క్రోసూరు: పవిత్ర రంజాన్ పండగను గురువారం జరుపుకోనున్నట్లు మత పెద్దలు బుధవారం తెలిపారు. బుధవారం నెలవంక కనబడినట్లు విజయవాడ మత పెద్దలు ప్రకటించారని చెప్పారు. రంజాన్ ప్రత్యేక ప్రార్థనలకు స్థానిక ఈద్గా మైదానాన్ని సిద్ధం చేశారు. అలాగే అన్ని గ్రామాల్లో నమాజులకు ఏర్పాట్లు చేశారు.

ఈవీఎం స్ట్రాంగ్ రూమ్‌లను పరిశీలించిన కలెక్టర్



క్రోసూరు: స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలోని ఈవీఎంల స్ట్రాంగ్ రూంలను బుధవారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎల్. శివశంకర్ పరిశీలించారు. ఎన్నికల విధుల్లోని సిబ్బంది బాధ్యతతో పనిచేయాలని ఆయన ఆదేశించారు. పెదకూరపాడు నియోజకవర్గ ఆర్వో కె.శ్రీరాములు, డీటీ కె.శ్రీనివాసరావు, ఎస్‌ఐ ఎస్ఎం.షఫీ, కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపల్ ఆర్‌వీఎల్ ప్రసన్నరాణి, వీఆర్వో లేళ్ల బ్రహ్మానాయుడు పాల్గొన్నారు.

46 మంది వలంటీర్లు రాజీనామా

సత్తెనపల్లి: పట్టణంలోని 2, 3, 9, 10, 12, 13, 14 వార్డులకు చెందిన 46 మంది వార్డు వలంటీర్లు బుధవారం స్వచ్ఛందంగా మూకుమ్మడి రాజీనామా చేశారు. మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ డీఈ మధుసూదనరావుకు రాజీనామా పత్రాలను అందించారు. టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు తమపై చేస్తున్న విమర్శలకు మనస్తాపం చెంది, రాజీనామా చేస్తున్నట్లు వారు ఈ సందర్భంగా తెలిపారు.

ఏడుగురు వలంటీర్లు రాజీనామా

ముప్పాళ్ళ: గోళ్ళపాడు గ్రామ సచివాలయం పరిధిలోని కుందురువారిపాలెం గ్రామానికి చెందిన ఏడుగురు వలంటీర్లు బుధవారం తమ రాజీనామాలను ఎంపీడీవో పీ.శ్రీకృష్ణకు అందించారు.

గ్రామ స్వరాజ్యం.. ధూళిపాళ్ల సాక్ష్యం

ఒకప్పుడు కక్షలు.. కార్పణ్యాలు.. ఇప్పుడు అభివృద్ధి, సంక్షేమ వెలుగులు. వాటి అమలులో ఆదర్శ గ్రామంగా ధూళిపాళ్ల పరుగులు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం రాకతో ఆ గ్రామం దశ తిరిగింది. స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు కృషితో.. గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యానికి సాక్ష్యంగా నిలుస్తోంది.

– సత్తెనపల్లి

- మూడు దశాబ్దాల్లో చేయలేని పనులు నాలుగున్నరేళ్లలో పూర్తి
- రూ.8.89 కోట్ల తో వివిధ అభివృద్ధి పనులు పూర్తి
- వైఎస్సార్ సీపీ ప్రభుత్వం లో మారిన గ్రామ రూపురేఖలు
- ఆర్థిక స్వావలంబన సాధిస్తున్న పేద వర్గాల ప్రజలు

ఇది కదా.. అభివృద్ధి



సచివాలయ భవనం

ధూళిపాళ్లలో జరిగిన అభివృద్ధి పనులు – 29
వెచ్చించిన నిధులు – రూ. 8.89 కోట్లు
ధూళిపాళ్ల సచివాలయ పరిధిలో డీబీటీ లబ్ధిదారులు-7,711
నాన్ డీబీటీ లబ్ధిదారులు-3,068
అందిన మొత్తం లబ్ధి- రూ. 34,56,64,325

ఒక పంచాయతీకి రాష్ట్ర ప్రభుత్వం నాలుగున్నరేళ్లలో రూ.34.56 కోట్లు సంక్షేమం, అభివృద్ధి రూపంలో ఖర్చు చేసిందంటే అది ఒక చరిత్ర. ఆ చరిత్రను సృష్టించింది.. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం. అందుకు సాక్ష్యంగా సత్తెనపల్లి మండలంలోని ధూళిపాళ్ళ గ్రామం నిలిచింది. ఈ చరిత్రను ఎవరైన మళ్లీ పునరావృతం చేస్తారా..అంటే అది ఒక్క సీఎం వైఎస్ జగన్‌తోనే మళ్లీ సాధ్యమన్న ప్రజల మాట వినిపిస్తోంది.

అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్..

- వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ధూళిపాళ్లలో రూ.40 లక్షలతో సచివాలయ భవనం, రూ. 21.50 లక్షలతో రైతు భరోసా కేంద్రం, రూ. 17.50 లక్షలతో హెల్త్ వెల్ నెస్ సెంటర్ భవనం నిర్మించారు.
- నాడు-నేడు ఫేజ్-1 కింద రూ.23 లక్షలతో ఎంపీపీ పాఠశాల, ఫేజ్-2లో రూ. 1.83 కోట్లతో జెడ్పీ ఉన్నత పాఠశాల, రూ.16 లక్షలతో ఎంపీపీ పాఠశాల (బీఎంసీ కాలనీ) అభివృద్ధి పనులు చేపట్టారు.
- రూ. 3.20లక్షలతో కచ్చా కాల్వలు, రూ.13 లక్షలతో సిమెంట్ కాల్వలు, రూ. 1.50 లక్షలతో సిమెంట్ కల్వర్టు నిర్మాణం, రూ. 8 లక్షలతో ఎస్ఎస్ ట్యాంక్ మరమ్మతులు చేపట్టారు.

పంచాయతీ వివరాలు..

గ్రామం పేరు-	ధూళిపాళ్ల
విస్తీర్ణం-	4,994 ఎకరాలు
జనాభా -	5,468
పురుషులు -	2,763
మహిళలు-	7,705
మొత్తం ఓటర్లు-	4,586
పురుషులు-	2,238
మహిళలు-	2,348

- 14వ ఆర్థిక సంఘం నిధులు రూ.లక్షతో గ్రామ పంచాయతీ భవనానికి రంగులు, రూ.4 లక్షలతో ఆర్వో ప్లాంట్ నిర్మాణం, 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.14 లక్షలతో ఎస్ డబ్ల్యూపీసీ వద్ద గ్రావెల్‌తో మెరువ, 14వ ఆర్థిక సంఘం నిధులు రూ. 14 లక్షలతో సిమెంట్ రోడ్ల నిర్మాణం చేశారు.
- ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ. 25 లక్షలు, మండల పరిషత్ నిధులు రూ.7.50 లక్షలతో సిమెంట్ రోడ్లు, గ్రామ పంచాయతీ సాధారణ నిధులు రూ. 3.50 లక్షలతో గ్రావెల్ రోడుల నిర్మించారు.
- 15వ ఆర్థిక సంఘం నిధులు రూ. 4.30 లక్షలతో ఎస్ఎస్ ట్యాంక్ మరమ్మతులు చేపట్టి.. గ్రామ పంచాయతీ సాధారణ నిధులు రూ.30 వేలతో సచివాలయ భవనం సముదాయంలో ఇనుప గేట్లు ఏర్పాటు చేశారు.
- స్థానిక భాగ్యనగర్ కాలనీలో గడప గడపకు మన ప్రభుత్వం నిధులు రూ. 20లక్షలు, ముఖ్యమంత్రి అభివృద్ధి నిధి రూ.20 లక్షలు మొత్తం రూ.40లక్షలతో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మించారు.
- రూ.1.20 కోట్లతో ఆర్ అండ్ బీ నిధులు సత్తెనపల్లి- పిడుగురాళ్ల రోడ్డు నుండి తొండపి రోడ్డు నందు గ్రామ పరిధిలో సిమెంట్ రోడ్ నిర్మాణ పనులు చేపట్టారు.
- స్థానిక చెరువు చుట్టూ బండ్ రూ.30 లక్షలు, అంతర్గత సీసీ రోడ్లు రూ.30 లక్షలు, అంతర్గత డ్రైయిన్స్ రూ.15 లక్షలు, సచివాలయం వద్ద ప్రహరీ, సీమెంట్ రోడ్డు రూ.13 లక్షలు, డొంక రోడ్లు రూ.20 లక్షలతో పనులు చేపట్టారు.
- రూ.1.68కోట్లతో జలజీవన్ నిధులతో.. జలజీవన్ మిషన్ వర్క్ పనులు చేపట్టేందుకు నిధులు మంజూరయ్యాయి.



నిర్మాణంలో జెడ్పీ ఉన్నత పాఠశాల భవనం



రైతు భరోసా కేంద్రం



భాగ్యనగర్ కాలనీలో నిర్మించిన కమ్యూనిటీహాల్



అద్దంలా మెరుస్తున్న సిమెంట్ రోడ్డు

ధూళ్ళిపాళ్లలో డీబీటీ లబ్ధి ఇలా

పథకం పేరు	లబ్ధిదారుల సంఖ్య	నగదు (రూ.ల్లో)
అమ్మ ఒడి	649	2,96,23.131
జగనన్న విద్యా దీవెన	324	1,17,10,593
జగనన్న వసతి దీవెన	264	42,63,771
రైతు భరోసా	865	4,13,77,250
పంట బీమా	189	18,60,754
సున్నా వడ్డీ పంట రుణాలు	129	3,77,275
ఇన్‌పుట్ సబ్సిడీ	06	20,340
వైఎస్సార్ పింఛను కానుక	788	7,45,74,250
వైఎస్సార్ చేయూత	316	1,42,68,750
వైఎస్సార్ ఆసరా	860	3,93,23,960
సున్నావడ్డీ	1,091	21,70,150
కాపు నేస్తం	33	14,40,000
ఈబీసీ నేస్తం	116	10,04,175
కల్యాణ మస్తు	01	1,00,000
వైఎస్సార్ ఆరోగ్యశ్రీ	245	1,10,32,349
హౌసింగ్	80	90,14,803
వైఎస్సార్ బీమా	22	35,10,000
వాహన మిత్ర	23	6,90,000
చేదోడు	16	3,80,000
కోవిడ్ అసిస్ట్	1,493	14,93,000
జగనన్నతోడు(వడ్డీ)	35	16,557
మొత్తం	7,711	25,14,61,108
ధూళ్ళిపాళ్లలో నాన్ డీబీటీ లబ్ధి ఇలా		
ఇళ్ల స్థలాలు	172	4,23,12,000
విద్యాకానుక	346	24,57,292
ట్యాబ్‌లు	62	8,19,764
జగనన్న తోడు(లోన్స్)	73	13,59,187
జగనన్న గోరుముద్ద	401	75,10,730
బియ్యం కార్డులు	1,658	3,62,17,352
కంటి వెలుగు	356	35,26,892
మొత్తం	**3,068**	**9,42,03,217**
డీబీటీ+నాన్ డీబీటీ మొత్తం లబ్ధి	10,779	34,56,64,325



విలేజ్ హెల్త్ క్లినిక్ భవనం

ప్రభుత్వ సహకారం మరువలేం



ఎన్నడూ చూడని అభివృద్ధిని ఈ ఐదేళ్లలో చూశాం. సంక్షేమ పథకాలతో పాటు విద్య, వైద్యం, సర్టిఫికెట్లు, ఆధార్, ఎరువులు, విత్తనాలు, అన్నీ గడప వద్దకే వచ్చాయి. ప్రజలు సుఖంగా ఉన్నారు. గతంలో మాదిరిగా గొడవలు లేవు. అంతా అభివృద్ధి మంత్రంతో సద్దుమణిగిపోయాయి. సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు.

–చిలుకా జైపాల్, వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ నేత, ధూళిపాళ్ల

గ్రామం రూపురేఖలు మార్చారు



మా గ్రామంలో సచివాలయం, రైతు భరోసా కేంద్రం, విలేజ్ హెల్త్ క్లినిక్.. ఇలా ఒకటేమిటీ అన్ని భవనాలు నిర్మించారు. సిమెంట్ రోడ్లు, డ్రైనేజీలు, డొంక రోడ్లు అభివృద్ధి పరిచారు. పెద్ద ఎత్తున నిధులు విడుదల కావడంతో గ్రామ రూపురేఖలు మారేలా ఐదేళ్లలో అభివృద్ధి జరిగింది.

– కొల్లా రామారావు, గ్రామస్తుడు, ధూళిపాళ్ల

రహదారి జనసందోహం



మా తొలిఓటు జగనన్నకే అంటున్న నూతన ఓటర్లు



సీఎం జగన్‌ను చూడగానే ఆనందంలో మహిళలు

నకరికల్లు: మండలం పరిధిలోని అద్దంకి-నార్కట్‌పల్లి రాష్ట్ర రహదారి జనసందోహంతో కిక్కిరిసింది. సీఎం...సీఎం అంటూ జగన్నినాదాలతో మార్మోగింది. మేమంతా సిద్ధం బస్సుయాత్రకు ప్రజలు అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. సలసల మండే ఎండ ఉన్నప్పటికీ ఏ మాత్రం అలసిపోకుండా రెట్టించిన ఉత్సాహంతో తమ అభిమాననేత జగనన్న రాకకోసం అద్దంకి-నార్కట్‌పల్లి రాష్ట్ర రహదారి వెంబడి బారులు తీరారు.

అచ్చంపేటలో వైఎస్సార్ సీపీ హవా



ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే శంకరరావు



ప్రజాశాంతి కోసం సతీమణి వసంతకుమారితో కలసి స్పటిక లింగాభిషేకం..



మాదిపాడులో హారతులిస్తున్న మహిళలు

- మండలంలో ప్రతి ఇంటి గడపతొక్కిన ఎమ్మెల్యే నంబూరు శంకరరావు
- సంక్షేమం, అభివృద్ధే ఆయుధాలుగా ఎన్నికల రణక్షేత్రంలోకి..
- ఎమ్మెల్యే శంకరరావు విజయం నల్లేరుపై నడకే అంటున్న ప్రజలు

అచ్చంపేట: పెదకూరపాడు నియోజకవర్గంలో ఫ్యాను స్పీడుకి.. టీడీపీకి కంచు కోటలు కరుగుతున్నాయి. ప్రతి గ్రామంలో వైఎస్సార్ సీపీ జెండాలు రెపరెపలాడుతున్నాయి. స్థానిక ఎమ్మెల్యే నంబూరు శంకరరావు, ఆయన కుటుంబ సభ్యులంతా నియోజకవర్గంలో గత అయిదేళ్లలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరిస్తూ.. ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి గ్రామంలో కనిపించే సచివాలయ భవనాలు, రైతుభరోసా కేంద్రాలు, వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్‌లు, అంతర్గత రహదారులు, సైడు కాల్వలు, సంక్షేమ లబ్ధిని చూపి ధైర్యంగా ఓటర్లను ఓట్లు అభ్యర్థిస్తున్నారు. ఇవన్నీ ఇలానే కొనసాగాలంటే.. మళ్లీ వైఎస్సార్ సీపీని గెలిపించండి అంటూ.. ముందుకు సాగుతున్నారు.

అంతా వైఎస్సార్ సీపీదే హవా..

అచ్చంపేట మండలంలో టీడీపీకి ఒకప్పుడు బలమైన వేల్పూరు, గ్రంథశిరి, కోనూరు, రుద్రవరం, పెదపాలెం తదితర గ్రామాలు ఇప్పుడు వైఎస్సార్ సీపీకి కంచుకోటలుగా మారాయి. గ్రంథశిరిలో పంచాయతీ, ఎంపీటీసీ స్థానాలు వైఎస్సార్ సీపీనే గెలుచుకున్నాయి. పెదపాలెంలో అయితే టీడీపీ పూర్తిగా మైనస్‌లో పడిపోయింది. కోనూరులో ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపులు మొత్తం వైఎస్సార్ సీపీకి మారడం, కమ్మ సామాజిక వర్గంలో కూడా చీలిక ఏర్పడటంతో ఆ గ్రామంలో వైఎస్సార్ సీపీకి 500కు పైగా మెజార్టీ ఓట్లు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. బీసీలంతా సీఎం జగన్‌కు జై కొడుతున్నారు.

అందరివాడు..

ఎమ్మెల్యేగా మొదటి సారి గెలిచినా..నంబూరు శంకరరావు గత ఐదేళ్లలో నిత్యం ప్రజల్లోనే ఉన్నారు. ప్రతి ఇంటా పండుగలకు, పబ్బాలకు హాజరవుతూ, వారి కష్ట నష్టాలలో పాలుపంచుకున్నారు. అందరికీలో తలలో నాలుకలా మెలిగారు. అచ్చంపేట మండలంలోని 23 గ్రామ పంచాయతీలు, 5 గిరిజన తండాలు, రెండు పునరావాస కేంద్రాలు కలుపుకుని 52వేల ఓటర్లు ఉన్నారు. ప్రతి ఇంటికి కనీసం రెండు మూడు సార్లకుపైగా ఎమ్మెల్యే నంబూరు శంకరరావు వెళ్లారంటే అతిశయోక్తి కాదు. ఆయనకు తోడు ఎమ్మెల్యే సతీమణి నంబూరు వసంతకుమారి, కుమారుడు కల్యాణ చక్రవర్తి కూడా ప్రజాక్షేత్రంలో సంబంధ బాంధవ్యాలను మెరుగుపరుచుకున్నారు.

మళ్లీ శంకరన్నే రావాలి..

పెదకూరపాడు ఎమ్మెల్యేగా మళ్లీ శంకరన్నే గెలవాలని ప్రజలు, మేధావులు కోరుకుంటున్నారు. అయన గెలిస్తేనే.. టెండర్ల దశలో ఉన్న మాదిపాడు కృష్ణానదిపై వంతెన నిర్మాణం, అమరావతి-బెల్లంకొండ ట్రిపుల్ లేన్ రోడ్డు నిర్మాణం, పులిచింతల బ్యాక్ వాటర్ నుంచి సాగునీటిని అచ్చంపేట, బెల్లంకొండ, క్రోసూరు మండలాలకు అందజేయడం జరుగుతుందని చెప్తున్నారు. యువతకు ఉద్యోగ అవకాశాల కోసం పరిశ్రమలొస్తాయని స్థానికులు ప్రగాఢంగా విశ్వసిస్తున్నారు.

వైఎస్సార్ సీపీలో విస్తృతంగా చేరికలు

- వైఎస్సార్ సీపీలో చేరిన పలు ప్రాంతాల టీడీపీ కార్యకర్తలు
- కండువాలు కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే
- సత్తెనపల్లి దీపాల దిన్నెపాలెంలో టీడీపీని వీడిన నాయకులు, కార్యకర్తలు

క్రోసూరు: మండలంలోని గుడిపాడు గ్రామంలోని టీడీపీకి చెందిన అత్తులూరి మస్తాన్ వలి, రసూల్‌బీ వైఎస్సార్ సీపీ నాయకుడు కల్యాణ్ చక్రవర్తి సమక్షంలో బుధవారం వైఎస్సార్ సీపీలో చేరారు. ఈ కార్యక్రమంలో పీఎంసీ చైర్మన్ మస్తాన్ వలి, గనుపల్లి సురేష్, గనుపల్లి యలమందయ్య, గనుపల్లి చిట్టిబాబు పాల్గొన్నారు.

దీపాల దిన్నెపాలెంలో..

సత్తెనపల్లి: సత్తెనపల్లి రూరల్ పరిధిలోని దీపాలదిన్నెపాలెం గ్రామంలోని తెలుగుదేశం పార్టీకి సంబంధించి పిల్లకతువు గోపిరాజు, పారుపల్లి సురేష్, జీలకర్ర యోహాను, యేసయ్య, చిలక పోలు, పచ్చల ఆదం, వరికుంట బుల్లయ్య బుధవారం వైఎస్సార్ సీపీలో చేరారు. వీరికి మండల కన్వీనర్ రాయపాటి పురుషోత్తమరావు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. రాష్ట్ర రైతు సలహా మండలి సభ్యులు కళ్ళం విజయభాస్కరరెడ్డి , పల్నాడు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు చిలకా జైపాల్, నాయకులు సంకటి శాంసన్, ఈసా ఉన్నారు.

కొత్తపల్లిలో జోరుగా చేరికలు

అచ్చంపేట: మండలంలోని కొత్తపల్లికి చెందిన 15 బీసీ యాదవరాజుల కుటుంబాలు టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరాయి. మంగళవారం రాత్రి ఎమ్మెల్యే నంబూరు శంకరరావు వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానం పలికారు. పార్టీలో చేరిన వారిలో తెల్లమేకల అంకమ్మరావు, తెల్లమేకల మహాలక్ష్మమ్మ, తెల్లమేకల నాగరాజు, తెల్లమేకల కోటేశ్వరి, తెల్లమేకల చిన్న సుబ్బారావు, తెల్లమేకల సురేంద్ర, చేపూరి పోతులరయ్య, రాజేశ్వరి, వెంకట బ్రహ్మాచారి, ఉపేంద్ర, తంగెళ్లపల్లి కుమారి, చిమ్మట మల్లేశ్వరి, నడింపల్లి మోహనరావు, రాజ్యలక్ష్మి తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు డైరెక్టర్ మేకల శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ దేవదానం పాల్గొన్నారు.



వైఎస్సార్ సీపీలో చేరిన వారితో ఎమ్మెల్యే నంబూరు శంకరరావు



సత్తెనపల్లి పట్టణం 1వ వార్డు నుంచి..



సీఎం సభకు తరలిన మహిళలు..



అమరావతి: మల్లాది నుంచి..

మేము సైతం..జగనన్న సభకు

సత్తెనపల్లి: ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పిడుగురాళ్ల బైపాస్‌రోడ్డులో నిర్వహిస్తున్న 'మేమంతా సిద్ధం' సభకు సత్తెనపల్లి నియోజకవర్గ నుంచి 10 వేల మందికి పైగా నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. రాష్ట్ర మంత్రి అంబటి రాంబాబు, వైఎస్సార్ సీపీ నాయకుల ఆధ్వర్యంలో సభకు చేరుకున్నారు. ప్రతి గ్రామం, వార్డు నుంచి స్వచ్ఛందంగా మహిళలు ముందుకు వచ్చారు. పట్టణంలోని 19వ వార్డులో 400 మంది ఎస్సీలు తప్పెట్లతో ర్యాలీగా వాహనాల వద్దకు చేరుకున్నారు. పట్టణ కన్వీనర్ షేక్ మౌలాలి, రూరల్ మండల్ కన్వీనర్ రాయపాటి పురుషోత్తమరావు , ముప్పాళ్ళ మండల కన్వీనర్ నక్కా శ్రీనివాసరావు, రాజుపాలెం మండల కన్వీనర్ వేపూరి శ్రీనివాసరావు, నకరికల్లు మండల కన్వీనర్ భవనం రాఘవరెడ్డి పర్యవేక్షించారు. నాయకులు డాక్టర్ గీతాహసంతి, చల్లంచర్ల సాంబశివరావు, షేక్ నాగుర్‌మీరాన్, పెండెం బాబురావు, అచ్యుత శివప్రసాద్, కళ్లం విజయభాస్కరరెడ్డి, షేక్ ఎలవర్తిపాటి ఇస్సా, సంకటి శ్యాంసన్ ఉన్నారు.



అమరావతి: వైకుంఠపురం నుంచి మేమంతా సిద్ధం..



అచ్చంపేట ఎస్సీ కాలనీ నుంచి హుషారుగా..

బస్సు సౌకర్యం కల్పించాలి

సత్తెనపల్లి: అచ్చంపేట మండలం పెదపాలెం గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని సీహెచ్ నరసింహారావు అనే వ్యక్తి కోరారు. పట్టణంలోని ఆర్టీసీ డిపోలో బుధవారం డయల్ యువర్ ఆర్టీసీ డీఎం కార్యక్రమాన్ని డిపో మేనేజర్ జీవీవీఎస్ కుమార్ నిర్వహించారు. ఏదైనా ప్రత్యేక సమయంలో అచ్చంపేట మండలం మాదిపాడు గ్రామానికి కనీసం రెండు మూడు సర్వీసులు అయినా బస్సులు నడపేలా చర్యలు చేపట్టాలని మాదిపాడుకు చెందిన ఎం.పాపిరెడ్డి అనే వ్యక్తి అడిగారని తెలిపారు. డీఎం కుమార్ మాట్లాడుతూ పెదపాలెం గ్రామానికి ఉదయం, సాయంత్రం బస్సు సౌకర్యం ఉందని, మాదిపాడుకు ప్రత్యేక సమయాల్లో రెండు, మూడు సర్వీసులు బస్సు నడిపే ప్రయత్నం చేస్తామన్నారు.